# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 9, నవంబర్ 2025


## ప్రమాదవశాత్తు జిన్నింగ్‌మిల్‌లో అగ్నిప్రమాదం



**ఆసిఫాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు జిన్నింగ్ మిల్‌లో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన శనివారం ఆసిఫాబాద్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్ఎస్ జిన్నింగ్ మిల్ లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభమాయ్యాయి. వాహనాల ద్వారా పత్తిని జిన్నింగ్ మిల్ లోకి తీసుకెళ్లే తరుణంలో ఒక వాహనం సైలెన్సర్ నుంచి మెరుగులు చిన్న పత్తి కుప్పపై పడి మంటలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది నీళ్లు పోసి మంటలను ఆర్పారు. ఈ సంఘటనలో దాదాపు 35 కిలోల పత్తి దగ్ధమైనట్లు ఆ జిన్నింగ్ మిల్ యజమాని రఫిక్ తెలిపారు.

## అట్టహాసంగా ముగిసిన

# 11వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు

**లక్షెట్టిపేట, నవంబర్ 08, ప్రభాతవార్త**

11వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ముగింపు వేడుక శనివారం రోజున పట్టణంలోని గురుకుల పాఠశాల ఆట స్థలంలో ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్కంఠభరితమైన పోటీలు, విద్యార్థులలో జట్టు స్ఫూర్తి, క్రీడా స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ డీడీ చతరాజ దుర్గా ప్రసాద్, జోన్ 1 పరిధిలోని పీడీలు, ప్రిన్సిపాల్స్, అన్ని కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక స్వాగతం పలికి వేడుక





ప్రారంభమైంది. పాఠశాల బ్యాండ్ స్వాగత గీతాన్ని వాయిస్తుండగా పాఠశాల వాతావరణం కళకళలాడింది. వివిధ ప్లేయర్లు, ఫైనలిస్టులు గర్వంగా బహుమతులు అందుకున్నప్పుడు పాఠశాల వాతావరణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. ప్రిన్సిపాల్ కె. రామ కళ్యాణి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం అంతటా చురుకైన భాగస్వామ్యం, క్రమశిక్షణకు పాల్గొన్న వారందరినీ అభినందించారు. విద్యార్థులలో వ్యక్తిత్వం, జట్టు కృషి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ హైలైట్ చేశారు. ముఖ్య అతిథి తన స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో, క్రీడలు, శారీరక విద్యను ప్రోత్సహించడంలో పాఠశాల చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. విద్యార్థులు క్రీడలను అంకితభావంతో కొనసాగించాలని మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించాలని ఆయన ప్రోత్సహించారు.. ఆయన మధుర గానం ఈ కార్యక్రమానికి మరిన్ని రంగులు జోడించింది. ఈ వేడుకలో ముఖ్యాంశం బహుమతుల పంపిణీ. వివిధ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లు, ఆటలు, జట్టు పోటీలలో విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు, ట్రోఫీలతో సత్కరించారు. అత్యధిక పాయింట్లు సాధించినందుకు విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఛాంపియన్‌షిప్ ట్రోఫీని చీఫ్ గెస్ట్ దుర్గాప్రసాద్ విద్యార్థులకు అందజేశారు. క్రీడా జెండాను అవనతం చేయడం, జాతీయ గీతాన్ని అవనతం చేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది. దీనితో క్రీడా మీట్ అధికారికంగా ముగిసింది. మూడు రోజుల మిగతా 4లో..

## గోదావరి నదిలో

# యువకుడు గల్లంతు

**జన్నారం, నవంబర్ 08, ప్రభాతవార్త**



జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో విషాదకరమైన ఘటన చోటుచేసుకుంది. పొనకల్ పట్టణానికి చెందిన గుండ శ్రావణ్ బాధంపల్లి గ్రామంలోని గోదావరి నదిలో స్నానానికి వెళ్లి గోదావరీ నది లో మునిగి గల్లంతయిన సంఘటన చోటు చేసుకుంది. జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన వ్యాపారి గుండ లచ్చన్న రెండో కుమారుడు గుండ శ్రావణ్ కుమార్ (33) గోదావరిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. నాయనమ్మ సంవత్సరిక కార్యక్రమం శుక్రవారం ముగించుకుని శనివారం ఉదయం గోదావరి స్నానానికి వెళ్ళి తన మిత్రునికి తన ఫోన్‌లో ఫొటో తీయమని ఇచ్చి ఫొటో దిగుతుండగా కాలు జారీ గోదావరిలో పడిపోయాడు. మృతునికి ఇంకా వివాహం కాలేదు. గల్లంతైన మృతదేహం ఆచూకీ కోసం పోలీసులు, బంధువులు గోదావరి నీటి ప్రవాహంలో శనివారం సాయంత్రం వరకు కూడా వెతికిన ఆచూకీ లభించలేదు. మళ్లీ ఆదివారం ఉదయం గాలింపు చర్యలు ప్రారంభించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ విషయంపై తండ్రి లచ్చన్న ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలి

**జైపూర్, నవంబర్ 08, ప్రభాతవార్త**

సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని ఎస్టీపీపీ ఈడి సి. హెచ్ చిరంజీవికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ పంతులా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అధికారులకు 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కోల్ ఇండియా యాజమాన్యం 2022-23 పీఆర్పీ బకాయిలను అలాగే 2023-24 బకాయిలను కూడా చెల్లించారని, సింగరేణి మాత్రం ఇంకా ఇవాల్సి ఉందని అన్నారు. అలాగే 2007 నుండి 2014 వరకు పెండింగ్‌లో ఉన్న సింగరేణి అధికారుల పీఆర్‌సి బకాయిలను చెల్లించాలని హై కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. వాటిని కూడా త్వరగా చెల్లించాలని అన్నారు. అంతే కాకుండా అధికారుల బదిలీలు, ప్రమోషన్‌కి సంబంధించి ఒక పారదర్శక విధానాన్ని రూపొందించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో ఎన్.సి.డబ్ల్యూ, మిగతా 4లో..



# నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



## వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం

**తాండూర్, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని నిరాక్ష్యరాసులైన అమ్మలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం అన్నారు. ఉల్లాస్ కార్యక్రమం అమలులో భాగంగా శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఓబి, వివోఏలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలో 1823 నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొరకు 176 వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామస్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఓబి, వివోఏలు తమ గ్రామాలలో వాలంటీర్లను, నిరక్షరాస్యులను సమన్వయపరిచి అక్షర కేంద్రాల మిగతా 4లో..

# దేశాన్ని ఏకం చేసిన గీతం "వందేమాతరం"

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**



**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

స్వాతంత్ర ఉద్యమంలో దేశాన్ని ఏకం చేసిన గీతం వందేమాతరం అని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో బకింగ్ చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిర్పించారు. అనంతరం వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి కావడం సంతోషంగా ఉందని, బంకిం చంద్ర చటర్జీ ప్రజలందరినీ ఏకం చేసిన గేయ రచన చేశారని, ఈ గీతం స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని, దేశ ఐక్యతకు ఈ గీతం నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి 56వ జన్మదిన వేడుకలను శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒక్కరిని ఒక్కరు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక పథకాలు అందిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ముందుకు దూసుకెళ్తుందని, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులకు అధిక అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఖానాపూర్‌లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లు అహర్నిశలు కష్టపడుతూ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా



నాయకులు లింగంపెల్లి చంద్రయ్య, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బిరుదుల లాజర్, ప్రముఖ పాత్రికేయులు సయ్యద్ కరీం, సీనియర్ నాయకులు నిసార్, అజిమొద్దీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్, రాజ్ కుమార్, మహిళా నాయకులు భాగ్యలక్ష్మి, సులోచన, రాధబాయ్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన మనోవికాస వైద్యులు



**సారంగాపూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జామ్‌లో మానసిక ఒత్తిడి తగ్గించడం గురించి పాఠశాలలో సైక్రియాటిస్ట్ డాక్టర్ సురేష్ విద్యార్థినిలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వారితో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలువిని ఆ సమస్యలకు పరిష్కారం తెలిపారు. సమస్యలున్న విద్యార్థినులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని భయాందోళనకు గురికావొద్దని, నాకు ఎక్కువ మార్కులు వస్తాయా, రావా అనే మనోవేదన అవసరం లేదని, మీరు చదివే చదువు మీద ఏ విద్యార్థి అయినా దృష్టి పెట్టి చదువుతే అవే వస్తాయని అన్నారు. చిన్న చిన్న విషయాలకు పెద్దగా ఆలోచించకూడదని, అందరూ ఇక్కడ కలిసిమెలిసి, ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మీకు ఏ సమస్య అయినా మీ ఉపాధ్యాయులకు చెప్తే వారు పరిష్కారం చేస్తారని అన్నారు. ఆందోళన ఎక్కువైతే ప్రశాంతంగా చదవలేము, నిద్రపోలేము దీని ద్వారా మనం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

## ట్రైబల్ జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలి



పీఓను సన్మానిస్తున్న జర్నలిస్టు సంఘం నాయకులు

**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

ట్రైబల్ జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలని ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోశాదికారి జాదవ్ వసంత్‌రావు అన్నారు. శుక్రవారం ఉట్నూర్ ఐటీడీఏ పిఓ యువరాజ్ మర్మాట్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాదవ్ వసంత్‌రావు మాట్లాడుతూ ట్రైబల్ జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించి, ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి మండలంలో ట్రైబల్ జర్నలిస్ట్‌లుగా విధులు నిర్వహిస్తున్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు రాథోడ్ అజయ్, బానోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలి



పీఓను సన్మానిస్తున్న లంబాడి సేనా నాయకులు

**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సేవాలాల్ లంబాడి సేనా రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ కృష్ణనాయక్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ పిఓ యువరాజ్ మర్మాట్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాదవ్ కృష్ణనాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ లంబాడి సేనా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రోహిదాస్, లంబాడిలా ఐక్యవేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ వసంత్‌రావు, లైవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిరావుకి ఆహ్వాన పత్రిక అందజేత



**సారంగాపూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గౌడ సంఘ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవానికి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టాపన ఈ నెల 11 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వేదపంటితులు గురుమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. తప్పకుండ రాగలరని కోరిరారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘ అధ్యక్షులు, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల్లో పందుల సంచారాన్ని నియంత్రించాలి

**• ఐటిడిఎ ఇంచార్జ్ పిఓ యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**



జనావాసాలలో పందుల సంచారాన్ని నియంత్రించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు శనివారం ఉట్నూర్ పరిధిలోని పలు ప్రాంతాలలో పందులను పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించారు. ప్రజల సంక్షేమం, వ్యవసాయ పంట సాగును కాపాడేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి తెలిపారు. వ్యవసాయ పంట సాగును పందుల దాడి నుండి రక్షి ంచడంతో పాటు పందుల కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే చర్యలలో భాగంగా పందులను అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

## దేశం కోసం ఏమి చేస్తున్నామనేదే అసలు దేశభక్తి



**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

"దేశం మన కోసం ఎంత చేస్తుందో కంటే.. మనం దేశం కోసం ఏమి చేస్తున్నామనేదే అసలు దేశభక్తి."అని న్యూ నలంద పాఠశాల కరెస్పాండెంట్ జాదవ్ వసంత్‌రావు అన్నారు. శుక్రవారం ఉట్నూర్ పట్టణంలోని న్యూ నలంద పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ వసంత్ రావు మాట్లాడుతూ, వందేమాతరం గీతాన్ని 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దేశభక్తి గీతాలతో దేశభక్తి స్ఫూర్తిని ప్రదర్శించారు.

## ఐటిడిఎ పిఓకు సన్మానం



**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

ఇటీవల నూతనంగా ఉట్నూర్ ఐటిడిఎ ఇంచార్జ్ పిఓగా బాధ్యతలు చేపట్టిన యువరాజ్ మర్మట్‌కు లంబాడా జేఏసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బానోత్ జగన్‌నాయక్, ఉపాధ్యక్షులు నేతవత్ రాందాస్ నాయక్, పవర్ దేవిదాస్, రాథోడ్ రామేశ్వర్, ఆడే సురేష్ తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో దేవిదాష్, గంగారాం, సీతారాం, విజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు జ్ఞాపిక అందజేత



**సారంగాపూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

మండలంలోని అడెల్లి పోచమ్మ విగ్రహపునః ప్రతిష్టాప కార్యక్రమంలో శనివారం కలషపూజ చేసిన కలషలను భక్తులకు అందజేశారు. 28వ తేదిన మాలాధారణ స్వీకరించిన సాములలు మాలాధారణను అమ్మవారి సమక్షంలో పూజారి ఆధ్వర్యంలో తీసివేశారు. ఈ నెల 3 నుంచి అమ్మవారి సేవలో కంకణం కట్టుకొని సేవా కార్యక్రమాలు అందించిన భక్తులకు ఆలయ చైర్మన్ భోజగౌడ్ శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మీరు చేసిన సేవలతో అమ్మవారి కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లు బోధనలో ఉండాలి తనిఖీలలో కాదు

**● టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు సాయికుమార్**




సమావేశంలో మాట్లాడుతున్న టిఎస్ యుటిఎఫ్ నాయకులు

**పెంచికల్ పేట్, నవంబర్ 08, ప్రభాతవార్త;**

ఉపాధ్యాయుల ప్రాథమిక భాద్యత బోధనే కాబట్టి పాఠాలు చెప్పే టీచర్లే తనిఖీలు చేస్తే బోధన దెబ్బతింటుందని టిఎస్ యుటిఎఫ్ పెంచికల్ పేట్ మండల అధ్యక్షులు కొయ్యడ సాయికుమార్ అన్నారు. శనివారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పాఠశాలల పర్యవేక్షణ కోసం ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఎన్ఓలు ఉండగా పర్యవేక్షణ నిమిత్తం ఉపాధ్యాయులకు అదనపు భాద్యతలు ఇవ్వడం వలన బోధనా సామర్థ్యాలు దెబ్బతింటాయని, విద్యార్థులకు తరగతులు నిర్వహించడంలో ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ప్రభుత్వం ఏర్పటు చేయనున్న ఉపాధ్యాయ పర్యవేక్షణ టీమ్ లను రద్దు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గురుకుల, ఆశ్రమ, కెజిబివి పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వారికి, ఎస్ఎస్ఏ, సిఆర్టి, గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కెల్ వర్తింపజేస్తూ, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి బండి మల్లన్న, ఉపాధ్యాయులు రవీందర్, సతీష్, తిరుపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## వందేమాతరం గీతలాపన

**లక్ష్మణచాంద, నవంబర్ 08, ప్రభాతవార్త:**

మండలంలోని వడ్యాల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వందేమాతర గీతలాపన 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం శుక్రవారం ఉదయం 10 గంటలకు వందేమాతరం గీత లాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ వర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఫోక్సో, బాల్యవివాలపై ఉపాధ్యాయులు పవార్ అజయ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అందరికీ చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టాలను గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వివేకనంద యువజన సంఘం సభ్యులు, అన్నా బహుశాటే యువజన సంఘం సభ్యులు, గోర్ సేన యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి గిరిజన బంజారా బాషల సెమినార్‌కు ఆహ్వానం

**ఢిల్లీకి వెళ్ళనున్న కవి జాదవ్ ఇందల సింగ్ బంజారా**

**ఉట్నూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**



భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12న న్యూఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించనున్న జాతీయస్థాయి గిరిజన బాషల సెమినార్ ఉత్సవాలకు ఉట్నూర్‌కి చెందిన కవి, రచయిత బంజారా కవి డాక్టర్ జాదవ్ ఇందల సింగ్ బంజారాను అహ్వానించినట్లు తెలిపారు. గిరిజన భాషల ఔనత్యాన్ని తెలిపే అవకాశం లభించడం చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.



## ఇన్చార్జి ఏపీవోగా చుంచు పోశెట్టి బాధ్యతలు

**సారంగాపూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

సారంగాపూర్ మండల ఇంచార్జ్ ఎపీవోగా సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ చుంచు పోశెట్టి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఏపీవోగా లక్ష్మారెడ్డి బైంసా మండలానికి బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో డిఆర్‌డిఓ ఆదేశాల మేరకు పోశెట్టికి బాధ్యతలు అప్పగించారు. తోటి అధికారులు అతనికి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, సూపరింటెండెంట్ శ్యాంసుందర్, ఈసీ సాగర్, టిఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలి

ఏ కార్మికుల పిల్లలు ఐఐటి / ఐఐఎంలో సీటు పొందితే ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం, ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతున్నదని, కానీ అధికారుల పిల్లలకు ఇవ్వడం లేదని అన్నారు. ఇక నుండి అధికారుల పిల్లలు ఐఐటి / ఐఐఎంలో సీటు పొందితే వారికి ఈ ఫీజు రీయింబర్స్ మెంట్ ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. యాజమాన్యం నుండి పీఆర్పీ బకాయిలకు సంబంధించిన ఖచ్చితమైన ప్రకటన ఈ నెల 24 వ తేది లోపు వేలువడనట్లయితే రిలే నిరాహార దీక్ష లను చేపట్టడం జరుగుతుందన్నారు. వర్క్ టు రూల్ యాక్షన్ చేపడతామన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జి.ఎం నరసింహారావు, (పిసిఎస్) అండ్ (ఓ అండ్ ఎం) జీ.ఎం మదన్మోహన్, కార్యవర్గ సభ్యులు సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా, సెక్రటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు జనగామ శ్రీనివాస్, అప్పారావు, కేవి శ్రీనివాస్, రమేష్, జాయింట్ సెక్రటరీ శ్యామల, మోబిన్, ఠాకూర్ మోహన్ సింగ్, బి. శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా ముగిసిన

## 11వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు

క్రీడా పోటీలను విజయవంతంగా పూర్తి చేసినందుకు విద్యార్థులు వారి కరతాల ధ్వనులతో అందరిని అలరించారు. అనంతరంభోజనం చేసిన తర్వాత, విద్యార్థులందరూ సమావేశమై, ఎస్కార్ట్ ఉపాధ్యాయులతో కలిసి తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. చివరకు ఈ క్రీడా సమావేశం ఎటువంటి గందరగోళం సృష్టించకుండా ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమా కళ్యాణితో పాటు వైస్ ప్రిన్సిపల్ మహేశ్వరరావు, పీడీలు మల్లిక, రాధిక, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అంకితభావంతో అందరూ పని చేసి మంచిర్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, వయోజన విద్యాశాఖ డిఆర్పి సుమన్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్రకళ, కోశాధికారి రాజ్యలక్ష్మి, సిఆర్పిలు తిరుమల, అమీనా తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్‌కు ఘన సన్మానం

**మందమర్రి, నవంబర్ 08, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన ఎస్. శ్యాంసుందర్ బదిలీపై భూపాలపల్లి ఏరియాకు వెళ్తున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గనుల సంక్షేమ అధికారులు, డి.వై.పి.ఎంలు, సీనియర్ పి.ఓలు, పర్సనల్ ఓ.ఎస్‌లు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు. శ్యాంసుందర్ కి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్. శ్యాంసుందర్ మాట్లాడుతూ బదిలీలు ప్రతి ఉద్యోగ జీవితంలో సహజం. ఏ స్థలంలో ఉన్నా, బాధ్యతతో పనిని నిర్వర్తించాలి అని పేర్కొన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ శ్యాంసుందర్ పర్సనల్ మేనేజర్‌గా చేసిన కృషి, సహృదయత, ఉద్యోగుల పట్ల చూపిన సమన్వయ ధోరణిని కొనియాడారు. కార్యక్రమంలో డి.వై.పి.ఎంలు ఆసిఫ్, సీనియర్ పి.ఓలు సందీప్, కార్తీక్, సత్యనారాయణ, శంకర్, వంశీ, భార్గవ్, జీస, మదర్ సాబ్, సంక్షేమ అధికారి శ్రీమతి రవళి, పర్సనల్ డిపార్ట్మెంట్ ఓ.ఎస్ రాజలింగు, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






**కెరమెరి, నవంబర్ 8, ప్రభాతవార్త:**

శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆత్రం కుసుమ రావ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి మునిర్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ ఆత్రం లక్ష్మణ్, మాజీ సర్పంచ్‌లు జగన్నాథ రావ్, లింబా రావ్, జలపతి, సుందర సింగ్, పార్టీ నాయకులు తిరుపతి, దర్యూ, రాజు, భీమ్‌రావ్, బాబు నాయక్, తిరుపతి బాబూరావు శంకర్ ముకుంద్రవ్ దిలీప్ ముజ్జు రాజు సిరాజ్ తది తరులు పాల్గొన్నారు పార్టీలో చేరిక శనివారం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆగుర్వాడ గ్రామపంచాయతీ నాగల్గొంది గ్రామానికి చెందిన కులం సంఘం నాయకుడు సీడం ధర్మ పార్టీ మండల అధ్యక్షుడు కుసుం రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ధర్మకు పార్టీ కండువా కప్పి సగౌరవంగా పార్టీలో ఆహ్వానించారు.

**తాండూర్, నవంబర్ 8, ప్రభాతవార్త :**

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం తాండూర్ మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. మాదారం టౌన్ షిప్ లోని ఐఎన్టియుసి కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టింగ్ పొందిన ఇద్దరు టీచర్లను, గతంలో సింగరేణిలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులను నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మాదారం నుంచి ఐబీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 76 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అన్నదానాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మహేందర్ రావు, సూరం రవీందర్ రెడ్డి, గట్టు మురళీధర్ రావు, పేరం శ్రీనివాస్, ఎండి ఈసా, సిరంగి శంకర్, రత్నాకర్ రావు, కాపర్తి సుభాష్ మామిడాల రాజేశం, శంకర్ గౌడ్, బండి పోషం, దామోదర్ రెడ్డి, విష్ణు కళ్యాణ్, మద్దికుంట చందు, తదితరులు పాల్గొన్నారు.




**కాగజ్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బంధం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమ్మ శ్రీకాంత్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా ఎ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉందని మిత్రుడు ద్వారా సమాచారం రావడంతో వెంటనే కాగజ్‌నగర్ లోని జీవనాధార బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం పాటుపడుతూ, రైతు రాజ్యమే ధ్యేయంగా దృఢ సంకల్పం తో ముందుకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**సిర్పూర్ టి నవంబర్ 8 ప్రభాత వార్త**




మండలంలోని టీఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యాయుల నూతన మండల కమిటీ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి సుభాష్ జాదవ్ అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శాంతికుమారి తెలిపారు. మండల అధ్యక్షునిగా డి హరీష్, ప్రధాన కార్యదర్శి కే హరీష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జహీర్ పద్మజ కార్యదర్శులు సాయి ప్రవీణ్, సందీప్, రాజేశ్వరి, సుమలత, ఆడిట్ కమిటీ కన్వీనర్ సబీనా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం పరిరక్షణ ఉపాధ్యాయ సంక్షేమం ధ్యేయంగా సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక

**దహెగాం, నవంబర్ 8, ప్రభాతవార్త :**



రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, పాఠశాల పీడీ రవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న ఎల్కరి రాజేశ్వరి శుక్రవారం మంచిర్యాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అండర్ 17 జోనల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచ్చిందని, ఈ నెల 14,16 తేదీలలో నల్గొండ లో జరిగేఫుట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని వారు తెలిపారు. విద్యార్థి ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## మూర్ఛవ్యాధితో యువకుడు మృతి

**జైపూర్, నవంబర్ 08, ప్రభాతవార్త**

గంగిపల్లి గ్రామానికి చెందిన అంబల్ల రవీందర్ (36) అనే అవివాహిత యువకుడు మూర్ఛ వ్యాధితో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. రవీందర్ ఐదు సంవత్సరముల నుండి మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు. గురువారం పశువుల గడ్డి కొనుకు రావడానికి కొడవలి తీసుకుని ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, కుటుంబ సభ్యులు వెతుకుచుండగా శనివారం ఉదయం 11 గంటలకు రవీందర్ శవము గంగిపల్లి గ్రామ శివారులోని పాలమాకుల లింగారెడ్డికి చెందిన బీడు భూమిలో పడి ఉంది. మూర్ఛ వ్యాధి వచ్చి అక్కడికక్కడే చనిపోయాడని మృతుని అన్న అంబల్ల నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డుకు మరమత్తులు

**కెరమెరి నవంబర్ 8 ప్రభాతవార్త :**

ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్ వెళ్లే ముఖ్య రహదారి వద్ద నాలుగు రోజుల ముందు కురిసిన భారీ వర్షాలకు అడ గ్రామం వద్ద రహదారి పైన వచ్చినటువంటి ఇసుక మట్టి పేరుకుపోవడం ధనోరా తాజా మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ రిజ్వాన్ దృష్టికి తీసుకు వెళ్లడంతో రిజ్వాన్ తన సొంత ఖర్చులతో ఇసుకను మట్టిని శనివారం తొలగించి మానవత్వం చాటుకున్నారు. ప్రయాణికులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## నిబంధనలు లేకుండా రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :**

నిబంధనలు లేకుండా రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేయాలని రైతు హక్కుల పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అఖిల భారత మాలి సంక్షేమ సంఘం భవనంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ రద్దు చేయాలని, రైతుల వద్ద ఉన్న ప్రతిని పూర్తిగా కొనుగోలు చేయాలని, దళారీ వ్యవస్థను రద్దు చేయాలని, తేమశాతం12 నుండి 20 సడలింపు ఇవ్వాలని పలు సమస్యలపై చర్చించారు. రైతు సమస్యల పరిష్కారానికి ఈ నెల 10న జిల్లా స్థాయి రైతు జేఏసీ ఏర్పాటు చేద్దామని, ఈ సమావేశంలో జిల్లా జేఏసీ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశనికి అధిక సంఖ్యలో రైతులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రేగుంట కేశవరావు మాదిగ , రూప్నర్ రమేష్ ,నాగోష శంకర్, బొట్టుపల్లి జయరాం, ఇందూరి తిరుపతి, పష్టం అంజన్న, వైరాగడ మారుతి పటేల్ ఇందూరి తిరుపతి , గురునులే మెంగాజీ ,మోర్లే తిరుపతి , కావుడే దత్తు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధిలో అధ్యాత్మిక శోభ

### వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జంటలు వ్రతంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అర్చకులు తొగిటి వెంకటేశ్వర చార్యులు వేదమంత్రాల నడుమ సామూహిక సత్యనారాయన వ్రతాలు నిర్వహించారు. భక్తులు తమ ఇళ్ల నుండి పూజా ద్రవ్యాలను తెచ్చుకొని, అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. ఈ సామూహిక వ్రతంలో దంపతులు తమ కుటుంబ సభ్యులతో సహా వేదికపై ఆసీనులై, పవిత్రమైన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజ అనంతరం భక్తులందరూ స్వామివారికి పండ్లు,పాయసం నైవేద్యాలను సమర్పించారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కార్తీక మూసం సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రసాద కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తొగిటి వెంకటేశ్వర చార్యులు, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు





**ఆసిఫాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు స్థానం ఉంటుందని, చిన్న కార్యకర్త నుండి ప్రారంభించిన తన ప్రస్థానం అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా ఎదగడం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నట్లు వివరించారు. నేటి తరం యువతకు ముఖ్యమంత్రి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల ప్రెసిడెంట్ మసాదే చరణ్, మైనారిటీ ప్రెసిడెంట్ షైక్ అసద్, ఎన్ఎస్యుఐ ప్రెసిడెంట్ అసిఫ్, సిహెచ్ వసంత్ రావు, కాలీం, జమీర్, దీపక్, శివప్రసాద్ గోపాల్ జలీమ్, ప్రవీణ్ మహేష్, జావీద్, అబ్బు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**వేమనపల్లి, నవంబరు 08, ప్రభాతవార్త**

నీల్వాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఇరువురి కలిసి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీలు ఆకుల లింగాగౌడ్, కుర్రు వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న, మాజీ సర్పంచులు గాలి మధు, తోకల రాంచందర్, కిష్టయ్య, రమేష్, పున్నం, మధుకర్ గౌడ్, రమేష్ గౌడ్, ఉప్పలపు సాయికృష్ణ, దందేర మహేష్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట, నవంబర్ 08, ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక విశ్రాంతి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల కేక్ కట్ చేస్తూ, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంనాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ ఆదేశానుషరం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నము. అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడు, ప్రజాసేవకుడు రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు కలిగిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత ముందుకు సాగుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టియే మెంబెర్ అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆరీఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు,పట్టణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నలిమేలా సత్తన్న, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, మోత్కూరి వెంకటస్వామి గౌడ్, దేవేందర్ రెడ్డి, బుద్దె దేవా, గోపతి రమేష్, రాజు, మల్యాల శివ, ఉతుర్రి రవీందర్, పెట్టాం శ్రీనివాస్, రంజిత్ సింగ్, స్థానిక కాంగ్రెస్ నేతలు, మహిళా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**జన్నారం, నవంబర్ 08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజును జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున జన్నారం పట్టణంలోని పిఆర్టియు భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ పుట్టిన రోజును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ దాముఖ మమతా కరుణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసాక్, మచ్చ శంకరయ్య, మాజీ నీటి సంఘం చైర్మన్ గాజుల సత్తన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి, నవంబర్ 08, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకల కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని, ప్రజల సమస్యలను దగ్గరగా గమనించి దళిత-గిరిజన దండోరా సభ వంటి మహాసభలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ఆ సభ ద్వారానే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి అధికారంలోకి తెచ్చారని పేర్కొన్నారు. అలాగే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్‌కు అండదండగా ఉండటం వల్ల రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో ఐదు ఇప్పటికే అమల్లో ఉన్నాయని, మిగిలిన పథకం త్వరలో అమలు కానుందని పేర్కొన్నారు. ప్రజల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకం రాజు, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జమల్‌పూరి నర్సోజి, బండి శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, అందుగుల లక్ష్మణ్, వడ్లూరి సునీల్ కుమార్, వెల్తూరు శ్రీనివాస్, చిప్పకుర్తి శశిధర్, సుద్దాల రాజకుమార్, మంతెన భూమయ్య, నూతి అంజి, వజీర్, గట్ల సారంగపాణి, పోలు సంపత్, కుందే రామకృష్ణ, రమేష్, శ్రీనివాస్, రాజు, సతీష్, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





**• మంత్రికి విన్నవించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

# సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

**కాగజ్‌నగర్ ,నవంబర్ 8, ప్రభాతవార్త :**

సిర్పూర్ నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కోరారు. శనివారం మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పలు పెండింగ్ ప్రాజెక్టుల గురించి వివరించడం వివరించారు. జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు పూర్తి, పీపీరావు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఖర్జి పెద్ద చెరువు పునరుద్ధరణ, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల నిర్వహణ పనుల కోసం నిధులు కేటాయించాలని మంత్రి కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డిపిఆర్ పై చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సాగునీటి శాఖ మంత్రి త్వరలో పెండింగ్ ప్రాజెక్టుల అంశం పై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ప్రభాకర్, డీఈలు భద్రయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

